# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ - బిఎస్ఎన్ఎల్

**(గుర్తింపు పొందిన యూనియన్)**

ఆంధ్రప్రదేశ్ సర్కిల్ : విజయవాడ

# 7వ సర్కిల్ కార్యవర్గ సమావేశములు

## 2020, డిసెంబరు 14 మరియు 15 తేదీలు

తేదీ : 14-12-2020

**డియర్ కామ్రేడ్స్,**

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్-బిఎస్ఎన్ఎల్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ 7వ (వర్చువల్) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలలో పాల్గొనుచున్న ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సందేశ్వర సింగ్ గారికి, ఆల్ ఇండియా యూనియన్ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రమణ మూర్తి గారికి , కామ్రేడ్ ఎన్.వి.సుబ్రహ్మణ్యేశ్వర రావు గారికి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ కొండలరావు గారికి, రాష్ట్ర నలుమూలల నుండి సమావేశంలో పాల్గొచున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు జిల్లా కార్యదర్శులకు ఔత్సాహిక కార్యకర్తలకు అందరికీ సర్కిల్ యూనియన్ తరపున స్వాగతం సుస్వాగతం.

**శ్రద్ధాంజలి :-** ఈ సమీక్షా కాలంలో వివిధ కారణాల రీత్యా మరణించిన దేశ నాయకులకు, కార్మిక నాయకులకు, పౌరులకు నాయకులకు ముఖ్యముగా విశాలాంధ్ర దినపత్రికలో ప్రముఖ భూమిక పోషించిన పత్రికా రంగనాయకులు కామ్రేడ్ రాఘవచారి గారికి మరియు విశాలాంధ్ర చీఫ్ ఎడిటర్ కామ్రేడ్ ముత్యాల ప్రసాద్ గారికి ఈ కార్యవర్గం ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటించుచున్నది, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించుచున్నది.

**2. దేశ కాలమాన పరిస్థితులు :-** దేశ కాలమాన పరిస్థితులు చాలా విపరీతంగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పాలన 60 సంవత్సరాల క్రితం ఉన్న బ్రిటిష్ పరిపాలన కంటే చాలా అధ్వానంగాను, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగాను, నిరంకుశత్వానికి అద్దంపట్టే విధంగాను ఉన్నది. ఈ నెల 26 వ తారీకున దేశవ్యాప్తంగా అన్ని ట్రేడ్ యూనియన్స్ కలిసి చేసిన సమ్మె మరియు 13 డిగ్రీల సెంటిగ్రేడ్ లో 60, 70 సంవత్సరాల వయసున్న రైతులందరూ ఢిల్లీ పొలిమేరలో 13 రోజులుగా చేస్తున్న సమ్మె, అందుకు భారతదేశం మొత్తం అన్ని రంగాల వారు ఏకమై వారికి మద్దతు తెలుపుతూ 9వ తేదీన సమ్మెలో పాల్గొనడం ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు అద్దం పడుతుంది. భారత దేశానికి వెన్నుముక అయిన రైతుని ఈ పరిస్థితుల్లో కి కేంద్ర ప్రభుత్వం నెట్టివేసింది. బ్రిటిష్ పరిపాలన నుండి సాధించుకున్న కార్మిక హక్కులను మొత్తం కాలరాసి వాటిని రద్దు చేసి నాలుగు కోట్లుగా అమలు జరిపిన విషయం అందరికీ విధితమే. ప్రస్తుతము ఫ్యాక్టరీలలో ట్రేడ్ యూనియన్ పెట్టుకోలేని గడ్డు పరిస్థితి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఎర్ర తివాచీ పరుస్తూ వాళ్ళ మోచేతిక్రింద నీళ్ళు త్రాగుచు లక్షల కోట్ల కొలది రాయితీలు ఇచ్చుచు కార్మికులను, కార్మిక సంస్థలను ప్రభుత్వ కార్పొరేషన్లను నిర్వీర్యం చేయుటకు ప్రయత్నాలను చేయుచున్నది. కార్మికులు, కార్మిక సంఘముల పరిస్థితి చాలా కష్టతరంగా మారినది. వ్యవసాయ రంగము సైతం కార్పొరేట్ సెక్టార్లకు అప్పజెప్పడానికి తీవ్ర ప్రయత్నం ప్రభుత్వము చేయుచున్నది, దానిలో భాగంగానే దేశంలో ఏ మూల ఉన్న కార్పొరేట్ సంస్థలైన ఏ మూలకైనా వెళ్లి ఉత్పత్తులను కొనుగోలు చేయుటకు చట్టం చేయుట జరిగినది. కార్పొరేట్ సంస్థలు అన్నీ కలిసి దేశంలో కృత్రిమ కొరత సృష్టించుటకు ప్రభుత్వము మార్గం సుగమం చేసినది. ఈ పరిస్థితిలో దేశంలోని అన్ని కార్మిక సంఘములు ఏకమై ముందుకు సాగనిచో పరిస్థితి చాలా ఘోరంగా కార్మికుల యొక్క ఉనికికే ప్రమాదము ఏర్పడే పరిస్థితి ఉన్నది. కావున పరిస్థితిని అర్థం చేసుకుని కార్మికులు ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. 150 రైల్వేస్టేషన్లను ప్రైవేటుపరం చేయుట జరిగినది. రైల్వే స్టేషన్ అన్నియు ఆ దానికి, ఎయిర్‌పోర్ట్స్ అన్నియు అదానికి, ఆయిల్ కంపెనీలన్నీ ముకేశ్ అంబానీ కి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా రూఢిగా తెలియుచున్నది. మోడీ ఆరు సంవత్సరాల పాలనలో ప్రైవేట్ కార్పొరేటర్ల ఆదాయం 200% పెరిగినది. దానికి ప్రభుత్వ సహకారం పూర్తిగా ఉన్నది. కార్పొరేట్ సెంటర్లకు ఒక లక్షా నలభై ఐదు కోట్ల రాయితీలు మోడీ ప్రభుత్వం ఇచ్చి ఉన్నది. లక్షల కోట్ల బకాయిలు కార్పొరేట్ సెక్టార్ల నుండి బ్యాంకులకు

ఉన్నవి. 36 ధనిక కుటుంబాలు లక్ష కోట్లు బకాయిల బట్టి విదేశాలకి వెళ్లి పోయినవి. కార్పొరేట్ సెక్టార్స్ నుండి 6,97,000 కోట్లు వసూలు కాలేదు. కార్మికులకు డి ఎ ఎగనామం పెట్టుటకు అనేకరకాలైన కారణములను ప్రభుత్వం అన్వేషించుచున్నది.

**3. బిఎస్ఎన్ఎల్ స్థితిగతులు :-** బిఎస్ఎన్ఎల్ లోని స్థితిగతులు కార్మికులకు అనుకూలంగా ఏమాత్రం లేవు. బిఎస్ఎన్ఎల్ పునర్వ్యవస్థీకరణ పేరు మీద 80 వేల మంది ఇంటికి పంపి వేసిన విషయం అందరికీ విధితమే . ఆ ప్రక్రియ తప్ప మరే విధమైన కార్యక్రమము ముందుకు జరగలేదు. అందులో భాగమైన ఫోర్ జి స్పెక్ట్రమ్ బిఎస్ఎన్ఎల్ కు ఇప్పటివరకు ఇవ్వలేదు ఇచ్చే మార్గము కనుచూపు మేరలో కనబడటం లేదు. కార్పొరేట్ సెక్టార్‌కు ఒక విధముగాను బిఎస్ఎన్ఎల్‌కు మరొక విధముగాను ప్రభుత్వం చూస్తున్నది. ఏదో ఒక కారణం చూపెట్టి బిఎస్ఎన్ఎల్ ఫోర్ జి స్పెక్ట్రమ్ రాకుండా చేయాలని ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేయుచున్నది. రిలయన్స్ జియో కనుసన్నల్లో ప్రభుత్వము నడుపుతున్నట్టు స్పష్టముగా తెలియజేయునది. 80 వేల మంది కార్మికులు విఆర్ఎస్ పేరుమీద పదవీ విరమణ చేసినప్పటికీ ఉన్న కార్మికులకు ఇప్పటివరకు సరైన సమయంలో జీతములు చెల్లించుట లేదు. కార్పొరేట్ సెక్టార్లకు 5G ఇచ్చుటకు ప్రభుత్వమే చాలా ఉత్సుకత చూపించుకున్నది కానీప్రభుత్వ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ కు 4జి ఇచ్చుటకు ఏ మాత్రం ముందుకు రావటం లేదు. టవర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయుట జరిగినది. మొత్తం సర్వీస్ లన్నియు అవుట్సోర్సింగ్ ఇచ్చుట జరిగినది జరుగుతున్నది. కరోనా ఆసరాగా తీసుకొని బి ఎస్ ఎన్ ఎల్ మరియు డాట్ కూడ వేగవంతంగా ముందుకు సాగుతున్నది. కార్మికులు బయటకు రాలేని పరిస్థితులను ఆసరాగా చేసుకొని అనేక రకములై ప్రతికూల చర్యలను వేగవంతం చేయుచున్నవి. మన పోటీ యూనియన్ అయిన బిఎస్ఎన్ఎల్ఇయు చర్యలు కూడా అందుకు సహకరించుచున్నవి.

**4. పోస్ట్ విఆర్ఎస్ పరిస్థితులు :-** దేశవ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ లోని 80 వేల మంది విఆర్ఎస్ తీసుకున్న తర్వాత ల్యాండ్ లైన్ మరియు బ్రాడ్ బ్యాండ్ పరిస్థితి చాలా అధ్వానంగా మారినది. బిఎస్ఎన్ఎల్ కస్టమర్ లకు సరైన రీతిలో సర్వీసు అందించలేకపోవుచున్నది. ఫలితంగా కస్టమర్స్ చాలా అసంతృప్తికి లోనగుచున్నారు. సి ఎఫ్ ఏ సెగ్మెంట్లో రెవెన్యూ తీవ్రంగా పడిపోవున్నది. 80 వేల మంది పదవీ విరమణ చేసిన తర్వాత దానికి ఆల్టర్నేటివ్ గా బిఎస్ఎన్ఎల్ సర్వీసు ఇవ్వలేక పోవుచున్నది. క్లస్టర్స్ విధానము అమలులోనికి వచ్చినప్పుడు వాళ్ళ సర్వీస్ ఇవ్వలేకపోచున్నారు. ఫలితంగా కస్టమర్స్ వేరే కంపెనీ కు షిఫ్ట్ అయ్యే పరిస్థితి మన ముందు కనిపించు ఉన్నది. రాష్ట్రంలోని వెండార్స్ కు లక్షల కొలది బిల్స్ చెల్లించు చున్నప్పటికీ తదనుగుణంగా ఫలితము బిఎస్ఎన్ఎల్ కు రావడం లేదు. పదవి విరమణ చేసిన వారు కొన్ని ప్రాంతంలో పనిచేయుటకు ముందుకు వచ్చినప్పటికి బిఎస్ఎన్ఎల్ వారి సర్వీస్ ను వినియోగించుకోవడం లేదు. దానికి బిఎస్ఎన్ఎల్ అనేక రకములైన కారణములు చెప్పుచున్నది.

**5. క్లస్టర్స్ మెయింటినెన్స్ - సి ఎఫ్ ఎ సెగ్మెంట్ :-** ఇంతకు పూర్వము ఉన్న ఎస్ డిసిఎలు, సబ్ డివిజన్స్ విధానమును నకు బదులుగా క్లస్టర్స్ విధానమును పోస్ట్ విఆర్ఎస్ తర్వాత బిఎస్ఎన్ఎల్ కంపెనీ అమలు లోనికి తీసుకొని వచ్చుట జరిగినది. అవుట్ సోర్సింగ్ కూడ క్లస్టర్స్ వైజ్ ఇచ్చుట జరుగుచున్నది. ఈ విధానం పూర్తిగా విఫలం అయినది. ఈ విషయం సీజిఎం గారికి కూడ చెప్పుట జరిగినది. అవుట్ సోర్సింగ్ తీసుకున్న వెండార్స్ ఉద్యోగులను పెట్టుట లేదు. పెట్టిన ఉద్యోగులు సరిపోవటం లేదు మరియు వారికి పని విధానం తెలియదు. పని చేయించుటకు బదులుగా అండర్ గ్రౌండ్ విధానం వాళ్ళు ఎంచుకొనుట జరుగుచున్నది. తద్వారా కరప్షన్ పెరుగుతుంది తప్ప సర్వీస్ మెరుగుపడలేదు. బ్రాడ్బ్యాండ్ సర్వీసు లోని మోడం కాన్ఫిగర్ చేయడం కొత్తవారికి తెలియుటలేదు. లీజ్డ్ లైన్స్ అయితే అసలు వారికి తెలియదు. తత్ఫలితముగా సర్వీసు ఇవ్వలేకపోతున్నారు కస్టమర్ వేరే ప్రైవేట్ కంపెనీలకు మైగ్రేట్ అగుట జరుగుచున్నది. దీనికి ప్రత్యామ్నాయ మార్గము అన్వేషించ వలసిందిగా మనం సీజిఎం గారికి చెప్పుట జరిగినది. ఇదే విధమైన విషయములను ఆలిండియా యూనియన్ ద్వార బిఎస్ఎన్ఎల్ మేనేజ్మెంట్ కు తెలియజేయుట జరుగును. దీనికి జిల్లా కార్యదర్శులు అందరూ జిల్లాలో ఉన్న పరిస్థితులను తెలియజాలెను. అనగా క్లస్టర్ విధానమునకు ముందు క్లస్టమర్ విధానం తర్వాత ఉన్న కనెక్షన్స్ అవి పని చేయు విధానము క్లియర్‌గా తెలియచేసినచో అన్ని పరిస్థితులు ఏకమొత్తంగా ఆలిండియా యూనియన్ కు తెలియజేసే అవకాశం ఉంటుంది. కావున అందరూ గమనించగలరు.

**6. 4జి స్పెక్ట్రం - 2జి స్పెక్ట్రం :-** ప్రైవేటు కార్పొరేట్ సెక్టార్స్ కు 4జి స్పెక్ట్రం ఉన్నది, మన వద్ద లేదు. గత అక్టోబర్ 4వ తారీఖున బిఎస్ఎన్ఎల్ రివైవల్ ప్లాన్ కేంద్ర క్యాబినెట్ అనుమతి పొందిన దానిలో 4జి స్పెక్ట్రం బి ఎస్ ఎన్ ఎల్ కు ఇవ్వవలెను అని ఉన్నది. కానీ సంవత్సరం గడిచినప్పటికీ 4జి మనకు ఇవ్వలేదు. వివిధ కారణాలు చూపి కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయుచున్నది. వేసిన టెండర్స్ ను రద్దు చేసింది. ప్రైవేట్ కంపెనీలు మాత్రం విదేశాలలో తయారయిన టెక్నాలజీని వాడుతుండగా, బిఎస్ఎన్ఎల్ మాత్రం స్వదేశీ టెక్నాలజీ తో తయారైన స్పెక్ట్రంను కొనుగోలు చేయవలెనని కారణంగా చూపెట్టి టెండర్సును రద్దు చేయడం జరిగినది. దేశీయంగా తయారైన 4 జి స్పెక్ట్రమ్ టెక్నాలజీ ఎక్కడ కూడ విజయవంతమైనట్లు నిరూపణ కాలేదు అది ఏ రకంగా విజయవంతంగా అవుతుందో తెలియదు. ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది అని నిపుణులు చెబుతున్నారు. ప్రైవేటు కార్పోరేటర్ మాత్రం తక్కువ ఖరీదుకు నాణ్యమైన టెక్నాలజీని విదేశాల నుంచి కొనుగోలు చేసుకోవచ్చు బిఎస్ఎన్ఎల్ మాత్రం ఎక్కువ ఖర్చుతో కూడుకొన్న విజయవంతం అయినట్లు నిరూపణ కానీ సిస్టం ఇంటి గ్రేటర్ అని టెక్నాలజీని వాడాలని డాట్ ద్వార ఒత్తిడి పెంచుచున్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా ఈ రకంగా వ్యవహరించు చున్నది. ఒకవైపు ముఖేష్ అంబానీ 2021 సంవత్సరం మధ్యలో 5జి స్పెక్ట్రం తీసుకొని వస్తాము అని చెప్పుచున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు సహకారం ఇచ్చునది. మరొకవైపు మనకు మాత్రమే ఉన్న 2జి టెక్నాలజీ సమయం 20 సంవత్సరాలు ముగిసినది. రెన్యూవల్ చేయవలసి ఉన్నది, అది ఇంతవరకు కార్య రూపం దాల్చలేదు. పై విషయాలను అన్నియు గమనము లోనికి తీసుకున్నట్లయితే బిఎస్ఎన్ఎల్ ను కావాలని కనుమరుగు చేయాలని దృఢనిశ్చయంతో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలియుచున్నది.

**7. ఎం. ఆర్.ఎస్. స్కీము - ఎంప్యానెల్ హాస్పిటల్స్ - సి. జి. హెచ్ .ఎస్. స్కీం - మెడికల్ బిల్లు లు :-** MRS స్కీమ్ లో వర్కింగ్ ఎంప్లాయిస్ కు మార్చి 2020 వరకు అవుట్ డోర్ బిల్స్ చెల్లింపులు చేయుట జరిగినది. పదవీ విరమణ చేసిన వారికి 2019 వరకు ఈ నెలలో చెల్లింపులు చేయుట జరిగినది. ఇంకన్న వారికి సంవత్సరం బిల్స్ పెండింగ్ లో ఉన్నవి. ఎంప్యానెల్ హాస్పిటల్స్ కు బిల్లు చెల్లింపులు చేయని కారణంగా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఎవర్ని ఎంప్యానల్ హాస్పిటల్ వారు హాస్పిటల్ లో చేర్చు కొనుట లేదు. ఈ విషయమై నవంబర్ 15వ తేదీన సీజిఎం గారితో **NFTE** డెలిగేషన్ సీరియస్గా చర్చించుట జరిగినది. తత్ఫలితముగా కార్పొరేట్ ఆఫీసుకు లేఖ వ్రాయబడి ఫండ్స్ వచ్చి 2019 మార్చి వరకు ఉన్న పెండింగ్ బిల్స్ చెల్లించడం జరిగింది. ప్రస్తుతము ఎంప్యానల్ హాస్పిటల్ వారు మన వారిని హాస్పిటల్లో అడ్మిట్ చేసుకొనుట జరుగుచున్నది. అదేవిధంగా పదవీ విరమణ చేసిన వారు సిజిహెచ్ఎస్ స్కీమ్ నికి మారుటకు తగిన ఏర్పాట్లు చేయుట జరిగినది. చాలామంది సిజిహెచ్ లోకి మారుతున్నారు. వారు సి హెచ్ ఎస్ లోనికి మారినప్పుడు చెల్లించిన సొమ్మును వెంటనే బిఎస్ఎన్ఎల్ వారికి చెల్లించుట జరుగుచున్నది. సిజిహెచ్ ఎస్ లోనికి మార్పు అనేది పూర్తిగా వాలంటరీ, బలవంతం లేదు ఎవరు కావాలంటే వారే వెళ్ళవచ్చును.

**8. నేషనల్, సర్కిల్ మరియు లోకల్ కౌన్సిల్స్ :-** నేషనల్ మరియు సర్కిల్ కౌన్సిల్స్ ఏర్పడి సమావేశంలు జరుగుచున్నవి. లోకల్ కౌన్సిల్ కు సంబంధించి 8 జిల్లాలకు కౌన్సిల్ నామినేషన్ తెప్పించి ఆయా జిల్లాలకు పంపించుట జరిగినది. మిగిలిన జిల్లా కార్యదర్శులు కూడ నామినేషన్ పంపించినట్లు అయితే వెంటనే నామినేషన్లు ఢిల్లీ నుండి తెప్పించి ఆయా ఏరియా జనరల్ మేనేజర్స్ కు పంపించడం జరుగును. జిల్లాల్లో లోకల్ కౌన్సిల్స్ జరిగని చోట్ల వెంటనే లోకల్ కౌన్సిల్ జరిపించమని సర్కిల్ కార్యాలయం నుండి ఆదేశాలు ఇప్పించుట జరిగింది. సమావేశములు పెట్టని చోట ఎందుకు పెట్టలేదు వివరణ కూడ సర్కిల్ కార్యాలయం నుండి అడుగుట జరిగినది. ఈ విషయమై సర్కిల్ కార్యాలయం చాలా సీరియస్గా మానిటర్ చేయుట జరుగుచున్నది. బిజినెస్ ఏరియా లో కలిసిన మూడు జిల్లాలు ఆయా బిజినెస్ ఏరియా జిల్లాల తో కలిసి తదుపరి నామినేషన్లు పంపించవలసిందిగా కోరుచున్నాము. బిజినెస్ ఏరియాలలో కలిసిన పాత జిల్లాల్లో కౌన్సిల్ సమావేశంలు జరగవు. పాత జిల్లాలలో స్టాఫ్ విషయాలు ఆపరేషన్ విషయాలు మానిటర్ చేయుటకు ఒక డిజియం స్థాయి ఆఫీసర్ ను నామినేట్ చేయడం జరుగును. స్టాఫ్ హెచ్.ఆర్ మొదలగు అవసరముల కొరకు ఆయా బిజినెస్ హెడ్ కోటర్స్ కు వెళ్ళ వలసిన అవసరం లేదు.

**9. సర్కిల్ కాన్ఫరెన్స్:-** సర్కిల్ మహాసభలు 2020 మార్చి లో నిర్వహించాలని భావించి నవంబర్ లో ఏలూరులో జరిగిన కార్యవర్గ సమావేశం లో ప్రకటన చేయుట జరిగినది. కానీ కరోనా వ్యాధి కారణంగా నిర్వహించలేక పోవుట జరిగినది. ఈ విషయమై జిల్లా కార్యదర్శుల సమావేశంలో లోతుగా చర్చించుట జరిగినది. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 2021 మార్చి – ఏప్రిల్ లలో సర్కిల్ మహాసభలు నిర్వహించాలని భావించుట జరిగినది. ఆ అభిప్రాయం జిల్లా కార్యదర్శుల సమావేశంలో చర్చించుట జరిగినది. మహా సభలు నిర్వహించే జిల్లాలు ముందుకు రావాల్సిందిగా తెలియజేయుట జరిగినది. కొన్ని జిల్లాలు నిర్వహించచుటకు ఆసక్తిని కనబరచడం జరిగినది. మిగిలిన జిల్లా కార్యదర్శులు కూడ వారి అభిప్రాయములు తెలియజేసిన చొ సర్కిల్ మహాసభలో ఎక్కడ నిర్వహించేది ఈ కార్యవర్గ సమావేశం లోనే నిర్ణయించి ప్రకటించుట జరుగును. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ రెండు రోజుల్లో నిర్ణయం చేయుట జరుగును.

**10. యూనియన్ ఆఫీస్ లు :-** డిపార్ట్ మెంట్ ఇచ్చిన యూనియన్ ఆఫీసులు అన్ని జిల్లా యూనియన్ యూనియన్స్ కు కలవు. అన్ని జిల్లా యూనియన్స్ ఆయా యూనియన్ ఆఫీస్ ల నుండి వాటి కార్యకలాపములు నిర్వహించడం జరుగుచున్నది. సర్కిల్ యూనియన్ కు సంబంధించి గత నాలుగు సంవత్సరాల నుండి ఏ విధమైన యూనియన్ ఆఫీసు లేదు. సర్కిల్ కార్యదర్శి తన ఇంటి నుండే సర్కిల్ యూనియన్ కార్యకలాపములు నిర్వహించుట జరుగుచున్నది. ఈ మధ్యనే సర్కిల్ మేనేజ్మెంట్ సర్కిల్ యూనియన్ కూడ విజయవాడ బిఎస్ఎన్ఎల్ భవన్ లో సర్కిల్ యూనియన్ కు యూనియన్ ఆఫీస్ కేటాయించడం జరిగినది. విజయనగరం, ఏలూరులలో మన యూనియన్స్ కు సొంత జిల్లా యూనియన్ ఆఫీసులు ఉన్నవి. సర్కిల్ యూనియన్కు కూడ హైదరాబాదులో 215 గజముల స్థలం ఉన్నది. విజయవాడలో సొంత యూనియన్ ఆఫీస్ ఏర్పాటు చేయుటకు క్రియాశీలకంగా ప్రయత్నములు జరుగుచున్నవి. మన ప్రయత్నములు త్వరలో కార్యరూపం దాల్చగలవు అని ఆశించుచున్నాము. సర్కిల్ కాన్ఫరెన్స్ జరిగే సమయం నాటికి విజయవాడలో సొంత యూనియన్ ఆఫీస్ ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో సర్కిల్ యూనియన్ ముందుకు సాగుచున్నది. మన ప్రయత్నంలు అన్నియు సఫలీకృతం కావాలని ఆశిద్దాం.

**11. ఆర్గనైజేషన్ విషయములు :-** ఆర్గనైజేషన్ విషయములకు వచ్చినట్లయితే మనకు ఆంధ్ర సర్కిల్ లో 640 మంది మెంబర్స్ 13 + 1 జిల్లాల్లో ఉన్నారు. బిజినెస్ ఏరియా కాన్సెప్ట్ అమలు జరిగిన తర్వాత ఒంగోలు, కడప, విజయనగరం జిల్లాలు గుంటూరు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాల్లో కలిసి పోయినవి. ఇకముందు ఈ మూడు జిల్లాలను కలిసిపోయిన ఆ జిల్లాలలో అంతర్భాగంగా మాత్రమే చూడబడును. ఆ జిల్లాలలోని యూనియన్ సభ్యులను మెర్జ్ అయిన జిల్లాలోని యూనియన్ సభ్యులు గా మాత్రమే పరిగణించబడును. ఆయా రెండు జిల్లా యూనియన్స్ కలిపి ఎల్ సి యం సీట్లు పంచుకొనవలసి వుండును. జిల్లా మహాసభలు పెట్టుకో వలసిన వారు సర్కిల్ మహాసభలు జరిగే లోపే జిల్లా మహాసభలు జరుపుకొన వలసినదిగా కోరుచున్నాము.

**12. ముగింపు :-** ఈ సమీక్షా కాలంలో సర్కిల్ యూనియన్ తన బాధ్యతలను నిర్వర్తించుటకు అన్ని విధముల సహకరించిన సర్కిల్ మేనేజ్మెంట్ కు మన ప్రధాన కార్యదర్శి చందేశ్వర్ సింగ్ గారికి ఆలిండియా కార్యవర్గ సభ్యులకు, సర్కిల్ కార్యవర్గ సభ్యులకు, జిల్లా కార్యదర్శిలకు, బ్రాంచి కార్యదర్శులకు క్రియాశీలక సభ్యులకు సర్కిల్ కార్యవర్గం తరుపున విప్లవ అభినందనలు మరియు ధన్యవాదములు తెలియజేయుచున్నాము.

**ధన్యవాదములతో**

భవదీయుడు

(సిహెచ్. చంద్రశేఖరరావు)
సర్కిల్ కార్యదర్శి

**ఎన్ ఎఫ్ టి ఇ – జిందాబాద్ – జిందాబాద్**
**కార్మికుల ఐక్యత – వర్ధిల్లాలి – వర్ధిల్లాలి**
**బిఎస్ఎన్ఎల్ – లాంగ్ లివ్ – లాంగ్ లీవ్**